03.01.2001

డిబిఒడి నం. డిఐఆర్.బిసి. 64/13.03.00/2001-2001

జనవరి 03, 2001

పుష్యం 13, 1922(శక)

వాణిజ్య బ్యాంకులన్నిటికీ
(ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు/లోకల్ ఏరియా బ్యాంకులతో సహా)

మహాశయా,

**మరణించిన డిపాజిటర్ టర్మ్ డిపాజిట్‌మీద వడ్డీ చెల్లింపు**

1. మరణించిన డిపాజిటర్ డిపాజిట్ ఖాతామీద వడ్డీ చెల్లింపుకు సంబంధించి, నవంబర్ 4, 2000వ తేదీనాటి మా ఆదేశకం డిబిఒడి నం. డిఐఆర్ బిసి. 46/1303.00/2000-2001లోని పేరాగ్రాఫ్ 14 మరియు నవంబర్ 4, 2000వ తేదీనాది మా ఆదేశకం డి.బి.ఒ.డి. నం. డి. ఐ.ఆర్.బి.సి. 48/13.03.00/2000-2001లోని పేరాగ్రాఫ్ 9లను చూడండి. ప్రస్తుతం, డిపాజిట్ పరిపక్వత తేదీకి ముందే డిపాజిటర్ మరణించినప్పుడు మాత్రమే, వాస్తవ చెల్లింపు తేదీవరకు డిపాజిట్ బ్యాంకులో ఉన్న కాలానికి వర్తించే వడ్డీరేటులో పరిపక్వత తేదీకి మించిన కాలానికి, మరణించిన డిపాజిట్ ఖాతాదారు హక్కుదారులకు వడ్డీ చెల్లించడం జరగుతూఉంది. డిపాజిట్‌ను తదుపరికాలానికి నవీకరించుకొనే హక్కును వినియోగించుకోడంలో డిపాజిటర్ విఫలమయ్యాడనే కారణం మీద టర్మ్ డిపాజిట్ పరిపక్వత తరవాత డిపాజిటర్ మరణం సంభవించినట్లయితే, టర్మ్ డిపాజిట్ పరిపక్వత తేదీ తరవాత వడ్డీ చెల్లించడం జరగదు.

2. చట్టబద్ధమైన వారసులు/ నామినీలకు డిపాజిట్ మొత్తాలకు చెల్లించే తేదీవరకు నిధులను బ్యాంకు ఉపయోగించు కొంటుంది. కాబట్టి, తదుపరి కాలానికి నవీకరించడంలో డిపాజిటర్ విఫలమైన సందర్భంలో పరిపక్వత తేదీ తరవాత డిపాజిటర్ మరణించిన సందర్భంలో కూడా కొంత వడ్డీని అనుమతించమని మాకు అభ్యర్థనలు వస్తూ ఉన్నాయి. మేము ఈ విషయాన్ని

పరిశీలించాం. అలాంటి సందర్భాలలో పరిపక్వత తేదీ నుంచి చెల్లింపు తేదీవరకు పరిపక్వత తేదీ నాటికి (రూపాయల డిపాజిట్ అయితే) అమలులో ఉన్న సేవింగ్స్ డిపాజిట్ రేటును లేదా ఎఫ్‌సిఎన్ఆర్ (బి) డిపాజిట్‌లు అయితే నివాసి విదేశీ కరెన్సీ (ఆర్ఎఫ్‌సి) సేవింగ్స్ డిపాజిట్‌రేటును బ్యాంకుల చెల్లించవచ్చునని నిర్ణయించడమైంది.

3. తదనుగుణంగా, సవరిస్తున్న ఆదేశకాల డిబిఒడి నం. డిఐ.ఆర్. బిసి. 62, 63/13.03.00/2000-2001, (తేది జనవరి 03, 2001ను జతచేయడమైంది.

4. పర్యవసానమైన కింది సరవణలను సూచనల మాన్యువల్ నం.1, భాగం1లో పొందుపరచండి.

i. ప్రస్తుతం ఉన్న పేరాగ్రాఫ్ 9.I.11, క్లాజు (i) సబ్ - క్లాజు (iii) దీనికి జోడించిన స్లిప్ నం. 10 ప్రకారం సవరించాలి.

ii. ప్రస్తతం ఉన్న పేరాగ్రాఫ్ 9.111 క్లాజు (ix) సబ్‌క్లాజు (iii) కి దీనికి జోడించిన స్లిప్ నం. 11 ప్రకారం సవరించాలి.

మీ విశ్వసనీయుడు

(పి.వి. సుబ్బారావు)
చీఫ్ జనరల్ మేనేజర్